
# కలిమయె తయ్యబా అర్థం

# معنى الشهادتين




تأليف :

سيد أبو الاعلى المودودي



مكتب توعية الجاليات بالخبيب ببريدة

رحلات الحج والعمرة | أعمال خيرية | مطبوعات | تعليم | دعوة

تلغو

٤٩

The Meaning of the Kalima-e-Tayyiba
(Telugu)

# కలిమయే తయ్యిబా

# అర్థం

మూలం :

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మలై)

© Cooperative Office for Call & Guidance at Buraiydah, 1999

**King Fahd National Library Cataloging-in-Publication Data**

Al Maududi, Sayyid Abul A'Ala

The meaning of the Kalima e Tayyiba - Buraiydah.

16 P. , 12 X 17 cm.

ISBN 9960 - 783 - 51 - 0

(Text in Telugu Language)

1- Islamic theology I- Title

240 dc 0264/20

Legal Deposit no. 0264/20

ISBN : 9960 - 783 - 51 - 0

**అనంత కరుణామయుడు అపార కృపాశీలుడయిన అల్లాహ్ పేరుతో**

# కలిమయే తయ్యిబా అర్థం

ముస్లిమ్ సోదరులారా !

ఇస్లామ్ పరిధిలో, ఒక వ్యక్తి, ఒక కలిమా (సద్వచనం) పఠించి ప్రవేశిస్తాడని మీకు తెలిసిన విషయమే. ఆ వచనం కూడా ఎంతో పెద్దది కాదు. కేవలం కొన్ని పదాలు (లా యిలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్). ఈ పదాలు నోటితో ఉచ్చరించిన క్షణమే మనిషిలో ఎన్నెన్నో మార్పులు సంభవిస్తాయి. ముందు కాఫిర్‌గా ఉన్నతను యిప్పుడు ముస్లిమయ్యాడు. ముందు అపరిశుద్ధుడయినవాడు యిప్పుడు పరిశుద్ధుడయ్యాడు. గతంలో దేవుని ఆగ్రహపాత్రుడయినవాడు ఇప్పుడు అభిమానానికి అర్హుడయ్యాడు. ముందు నరకానికి పోవలసిన వ్యక్తికై ఇప్పుడు స్వర్గ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ విషయం యింతటితో సరిపోదు. ఈ కలిమా కారణంగా మనిషి మనిషిలోనూ ఎంతో మార్పు వచ్చేస్తుంది ఈ కలిమాను సమ్మతించి పఠించేవారంతా ఒక ఉమ్మత్ (అనుచర సంఘం)గానూ, మరి దీన్ని తిరస్కరించేవారంతా మరొక సంఘంగా రూపొందుతారు. తండ్రి ఒకవేళ కలిమా స్వీకరించేవాడున్నూ,

కొడుకు దీన్ని తిరస్కరించేవాడయితే తండ్రి ఇక తండ్రి కాడు. కొడుకు కూడా కొడుకు కాడు. తండ్రి ఆస్తిలో నుంచి ఈ పుత్రునికి ఎలాంటి భాగం లభించదు. తల్లీ చెల్లెండ్రు సయితం ఇతన్ని చూస్తే గోషా చేస్తారు.* కలిమా పఠించే ఒక వ్యక్తి పరాయివాడయినా ఈ ఇంటి అమ్మాయిని పెళ్ళాడితే అతనూ, అతని సంతానమూ ఈ ఇంటి సొత్తుకు వారసులవుతారు. కాని, తన సంతానమే అయిన కొడుకు కేవలం కలిమాను స్వీకరించక పోవడంచేత ఎన్నడూ ఎరగనంతగా అన్యుడయిపోతాడు అంటే ఈ కలిమా ఎంతటి అన్యులయినవారినయినా అన్యోన్యంగా కలిపి బంధువులైనవారిని కూడా పరస్పరం వేరుచేస్తుందన్న మాట— చివరికి, పితృ మాతృ సంబంధమయిన బంధుత్వాలు సయితం దీని ముందు బహు అల్పమయిపోతాయి. ఇంతటి బృహత్తర భేదం మనిషి మనిషిలో ఎలా సంభవిస్తుందో కాస్త గమనించండి కలిమాలో ఏముంది? కొన్ని అక్షరాలు మాత్రమే కదా! లా ఇ, లా, హ మ ద స, ఇలాంటివే మరికొన్ని అక్షరాలు ఈ అక్షరాలను మిశ్రమంజేసి నోటితో ఉచ్ఛరించగానే ఏదయినా మాయ జరుగుతుందా మనిషి స్థితిగతులే మారిపోవడానికి? ఇంతటి చిన్న విషయం వల్ల మనిషీ మనిషిలో భూమ్యాకాశాల వ్యత్యాసం ఏర్పడగలదా?

ప్రియ సోదరులారా! మీరే కాస్త మీ వివేకాన్ని ఉపయో

---

* కాఫిర్ కుమారునితో తల్లి, కాఫిర్ సహోదరునితో చెల్లెలు పర్దా చేయవలసినదిగా షరీఅత్ ఆజ్ఞ కాకపోయినా క్రియాత్మకంగా తమ విశ్వాసం పట్ల అభిమానం గల ముస్లిమ్ మహిళలు ఇలాంటి సహోదరుల పుత్రుల ముఖాలు సయితం చూడటం సహించరు.

గించి గమనించారంటే కేవలం నోరు తెరచి, నాలుక ఆడించి, కొన్ని అక్షరాలు ఉచ్చరించడం వలన యింతటి ప్రభావం పడజాలదని మీ బుద్ధే మీకు బదులిస్తుంది. మంత్రానికి భావమేమిటో ఎవరికీ తెలియకపోయినా, మంత్రం పఠించగానే కొండలు కంపిస్తాయనీ, భూమి బ్రద్దలవుతుందనీ, నీరు ఉప్పొంగి వస్తుందనీ విగ్రహారాధకులూ, బహు దైవారాధకులైతే తప్పక భావించగలరు. ఎందుకంటే ప్రభావం అంతా అక్షరాల్లోనే వుందనీ, అవి అలా నోటి నుంచి వెలువడగానే మాయ ద్వారాలు తెరుచుకుంటాయని వారి విశ్వాసం కాని ఇస్లామ్‌లో అలా కాదు ఆర్థానికే ఇక్కడ ప్రాధాన్యత. శబ్దాల ప్రభావం అర్థానికి లోబడి ఉంది. అర్థమే లేకపోతే, అది హృదయం అంతర్యాల్లో నాటుకోకపోతే, దాని శక్తి వల్ల మీ భావాలు, స్వభావాలూ, ప్రవర్తన, ఆచరణలు మారకపోతే కేవలం కొన్ని పదాలు ఉచ్చరించినంత మాత్రాన ఎలాంటి ప్రభావమూ పడజాలదు.

ఈ విషయాన్ని ఒక సాధారణ ఉదాహరణ ద్వారా వివరిస్తాను మీకు చలివేస్తుందనుకోండి, నోటితో మీరు, "దూదీ పరుపూ." "దూదీ పరుపూ" అంటూ కేకలు వేయడం మొదలెడితే మీ చలి బాధ తగ్గదు. రాత్రంతా లక్షసార్లు "దూదీ పరుపూ" అని వల్లించినా అంతే ! కాని పరుపులో దూది నింపి దాన్ని ఉపయోగించారంటే చలివేయడం తగ్గుతుంది మీకు దాహం అవుతుందనుకోండి. అప్పుడు, ప్రొద్దస్తమానం "నీళ్ళూ నీళ్ళూ" అని కేకలు వేసుకుంటూ ఉంటే దాహం తీరదు. కాని ఒక్క నీటి గుక్క త్రాగారంటే లోని మంట వెంటనే చల్లారుతుంది.

మీకు జలుబు జ్వరమూ వచ్చిందనుకోండి. ఈ స్థితిలో "కషాయం, కషాయం" అంటూ జపం చేశారంటే మీ జలుబూ జ్వరంలో ఏ మాత్రం తగ్గుదల కాజాలదు. కషాయం తయారు చేసి త్రాగారంటే జలుబు జ్వరం తామై పారిపోతాయి! కలిమయే తయ్యిబా (శిష్ట వచనం) విషయంలోనూ యింతే. కాఫిర్‌గా ఉన్న మనిషి ముస్లిమ్‌గాను, అశుద్ధమయినవాడు పరిశుద్ధుడుగానూ, దైవాగ్రహపాత్రుడు దైవ ప్రేమపాత్రుడుగాను, నరకపాత్రుడు స్వర్గపాత్రుడుగాను మారిపోయేటంతటి గొప్ప వ్యత్యాసం కేవలం ఈ ఆరు, ఏడు పదాలు పలుకగానే సంభవింపజాలదు. ఈ వ్యత్యాసం ఎలా సంభవిస్తుందంటే, ముందు ఈ పదాల భావం తెలుసుకోవాలి. ఆ భావం మీ హృదయాల్లో నాటుకున్నప్పుడు భావం ఎరిగి మీరు ఆ పదాలను నోటితో ఉచ్చరించారంటే మీ దేవుని ఎదుట, సమస్త లోకం ఎదుట ఎంత గొప్ప ప్రమాణస్వీకారం చేస్తున్నారో, ఈ ప్రమాణం కారణంగా ఎంత గొప్ప బాధ్యత మీపై తారసిల్లుతుందో పరిపూర్ణ జ్ఞానం కలుగుతుంది. దీన్ని అర్థం చేసుకుంటూ మీరు ప్రమాణం చేస్తే ఆ తరువాత మీ భావనలపై, ఊహలపై పూర్తి జీవితంపై ఈ కలిమా ఆధిపత్యమే ఉండాలి; దాని మీదట మీ మనోమస్తిష్కాల్లో ఈ కలిమాకు భిన్నమయిన ఏ విషయానికయినా మీలో చోటివ్వకూడదు. ఈ కలిమాకు విరుద్ధమయిన ప్రతి మాట అబద్ధమయినదనీ, ఈ కలిమా మాత్రం సత్యమయినదనీ మీరు చిరకాలానికి ఒకే పరిపూర్ణ నిర్ణయం తీసుకోవాలి. మీ జీవితంలోని కార్యకలాపాలన్నిటిలో ఈ కలిమా మాత్రమే సర్వాధికారిగా ఉండాలి. ఈ కలిమా స్వీకారానికి అనంతరం

ఇష్టమయినదంతా చేయడానికి మీరు కాఫిర్‌ల వలె స్వేచ్ఛా విహారాలుకాక ఈ కలిమాకు బద్ధులయ్యారు. ఇది చేయమన్న దాన్నే చేయాలి. ఇది నిషేధించినదాన్ని త్యజించాలి. ఇదీ కలిమాను పఠించడమంటే! ఈ విధంగా కలిమాను పఠించి నప్పుడు మనిషి ముస్లిమ్ అవుతాడు. ఇంకా ఇలా పఠించి దాన్ని స్వీకరించినప్పుడే మనిషీ మనిషిలో నేనింతకుముందు ప్రస్తావించిన గొప్ప వ్యత్యాసం ఏర్పడగలదు

ఇక కలిమా భావమేమిటో, దాన్ని పఠించి మనిషి దేన్ని స్వీకరిస్తాడో, మరి దీన్ని స్వీకరించగానే దేనికి బద్ధుడయిపోతాడో వివరిస్తాను వినండి.

కలిమా భావమేమంటే; అల్లాహ్ తప్ప వేరే ఏ ఇతర దేవుడు లేడు. హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ ప్రవక్త. కలిమాలో "ఇలాహ్" అనే పదం ఉంది. దానికి దేవుడని అర్థం; దేవుడంటే — యజమాని, అధికారి, శాసనకర్త, సృష్టికర్త, పాలనా పోషణా జేసేవాడు. ప్రార్థనలను ఆలకించి వాటిని ఆమోదించేవాడు. ఆరాధనకు అర్హుడయినవాడు అని అర్థం. ఇక "లా ఇలాహ ఇల్లల్లాహ్" అన్నదానికి భావమేమంటే, ఈ ప్రపంచం దైవం లేకుండానే ఉనికిలోనికి రాలేదు. మరి దీనికి అనేక దైవాలు కూడా లేరు. వాస్తవానికి దేవుడున్నాడు. ఆ దేవుడు ఒక్కడే. ఆ ఏకైక దైవం తప్ప వేరుగా మరి దేనికీ దైవత్వం లేదు. అనే మొదటి విషయాన్ని మీరంగీకరించారు. కలిమా పఠించి మీరంగీక రించిన రెండో విషయం ఏమంటే; ఆ ఏకైక దేవుడే మీకూ సర్వజగత్తుకూ ప్రభువు; మీరు, మీ సర్వస్వం, ఇంకా ప్రపం

చంలోని యావత్తు సామగ్రి ఆయనదే; సృష్టికర్త ఆయనే, దాత ఆయనే, జనన మరణాలు జరుగుతాయి ఆయన ద్వారా. మరి ఆయన ద్వారానే కష్టసుఖాలున్నూ కలుగుతాయి. ఎవరికి ఏది ప్రాప్తమయినా వాస్తవంగా దాని దాత ఆయనే ఎవరు ఏది కోల్పోయినా వాస్తవంగా దాన్ని తీసుకునేది సయితమూ ఆయనే— భీతి చెందవలసినది ఆయనకే; అర్థించవలసినదీ ఆయననే. తలవొగ్గవలసినదీ ఆయన ముందే; ఆరాధనాదాస్యాలు చెల్లించాలంటే ఆయనకే; ఆయనకు తప్ప మనం వేరొకరికి బానిసలమూ, సేవకులమూ కాము; ఆయన తప్ప మనకు వేరొక ప్రభువూ అధికారి లేడు ఆయన ఆజ్ఞల్ని పాలించడమూ, ఆయన శాసనాల్ని అనుసరించడమే మన నిజ విధి

"లా ఇలాహ ఇల్లల్లాహ్" పఠించగానే తమ దేవునితో మీరు చేసే ప్రతిజ్ఞా ప్రమాణాలివి. అదీ స్వర్గలోక సాక్ష్యంగా చేస్తారు; దీనికి విరుద్ధంగా ఆచరించారంటే మీ నోరూ, కాళ్ళూ చేతులూ, మీ రోమరోమమే కాదు. భూమ్యాకాశాల అణువణువూ— దేని దేని సమక్షంలో మీరు మిథ్యాప్రమాణం చేశారో అవన్నీ దైవ న్యాయస్థానంలో మీకు ప్రతికూలంగా సాక్ష్యమిస్తాయి. మిమ్మల్ని నిరపరాధిగా నిరూపించేందుకు ఒక్క సాక్షి కూడా లభించడు. మీరు కడు నిస్సహాయ స్థితిలో అక్కడ నిలబడవలసి ఉంటుంది. మీ తరపున వాదించటానికి ఏ వకీలు, బారిష్టరుగారు దొరకరు. ప్రపంచ న్యాయస్థానాల్లో తారుమార్లు చేస్తూ సంచరించే ఈ వకీలు, బారిష్టరుగార్లున్నూ అక్కడ మీ వలెనే దీనస్థితిలో నిలుచుండివుంటారు అబద్ధపు సాక్ష్యాలు, కృత్రిమ దస్తావీజులు సమర్పించి తప్పుడు వాదం

ద్వారా తప్పించుకోడానికి ఆ న్యాయస్థానం ఏ మాత్రమూ చోటివ్వదు. ప్రపంచపు పోలీసుల నుంచి తమ అపరాధాన్ని దాచగలిగినట్లు దేవుని పోలీసుల నుంచి అలా చేయజాలరు. ప్రపంచంలోని పోలీసు లంచం పుచ్చుకోగలడు కాని దేవుని పోలీసు లంచం తినడు. ప్రపంచంలోని సాక్షులు అబద్ధమాడ గలరు. కాని దేవుని సాక్షులకు సత్యం పలకడం తప్ప వేరేది తెలియదు. ప్రపంచంలోని అధికారులు అన్యాయం చేయ గలరు. కాని దేవుడు అన్యాయం చేసే అధికారి కాడు. దేవుడు బంధించే చెరసాల నుంచి తప్పించుకుని పారిపోయే మార్గం ఏదీ లేదు. ఇలాంటి పరిస్థితిలో దేవునితో మిథ్యాప్రమాణం చేయడం అత్యంత అవివేకం. అతి ఘోరమయిన అవివేకం. ప్రమాణం చేసేటప్పుడే బాగా ఆలోచించి మరీ చేయండి. దాన్ని పరిపూర్ణంగా నెరవేర్చండి. ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా ప్రమాణం జేయవలసిందే అని మీపై ఎలాంటి బల వంతమూ లేదు ; ఎందుకంటే ఇలా వట్టి నోటి ప్రమాణాన్ని చేయడం కేవలం వ్యర్థం.

"లా ఇలాహ ఇల్లల్లాహ్" అన్న తరువాత మీరు "ముహ మ్మదుర్రసూలుల్లాహ్" అని అంటారు. దీనికి అర్థమేమంటే, ఎవరి ద్వారా దేవుడు తన శాసనాన్ని పంపాడో, ఆ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సఅసం) అని మీరు అంగీకరించారన్న మాట. దేవుణ్ణి తమ ప్రభువూ, పాలకుడుగా స్వీకరించిన పిదప ఆ ప్రభువు ఆజ్ఞలేవో తెలుసుకోవడం అవసరం. ఆయన ప్రసన్నుడయ్యేందుకు ఏ కార్యాలు మనం చేయాలి ? మరి అప్రసన్నుడయ్యే ఏ కార్యాలు మనం చేయకూడదు ? మనం

ఏ శాసనాన్ని అనుసరిస్తే ఆయన రక్షిస్తాడో, అధిగమిస్తే శిక్షిస్తాడో ఆ శాసనం ఏది? ఈ విషయాలు తెలుపడానికి దేవుడు హజ్రత్ ముహమ్మద్ (సఅసం)ను తన రాయబారిగా నియమించాడు. వారి ద్వారా తన గ్రంథం మన వద్దకు పంపాడు. వారు దైవాదేశాల ప్రకారం జీవితం గడిపి, ఒక ముస్లిమ్ తన జీవితం ఎలా గడపాలో చూపి వెళ్ళారు. కనుక మీరు "ముహమ్మదుర్రసూలుల్లాహ్" అన్నప్పుడు, మహాప్రవక్త (సఅసం) చూపెట్టిన శాసనాన్ని, విధానాలను అనుసరిస్తామనీ దానికి విరుద్ధమయిన శాసనాలపై తమ నిరసనాన్ని, ఏహ్యభావాన్ని ప్రకటిస్తామనీ వాస్తవానికి మీరు ప్రమాణ స్వీకారం చేసుకున్నారన్న మాట. ఈ స్వీకారానికి అనంతరం ఒకవేళ మీరు మహాప్రవక్త (సఅసం) తెచ్చిన శాసనాన్ని తిరస్కరించి ప్రపంచపు చట్టాలను అంగీకరిస్తూ ఉన్నారంటే మీకంటే మిథ్యావాది, నమ్మకద్రోహి వేరొకడు లేడన్న మాట. ఎందుకంటే ముహమ్మద్ (సఅసం) తెచ్చిన చట్టమే ధర్మమైనదనీ, మరి దాన్నే అనుసరిస్తామని ప్రమాణం చేసే కదా మీరు ఇస్లాంలో ప్రవేశించారు. ఈ అంగీకార ఫలితంగానే కదా మీరు ముస్లిముల సహోదరులయ్యారు. దీని పుణ్యమా అంటూ తమ పితార్జితం పొందడానికి అర్హులయ్యారు. దీని ఫలితంగానే ఒక ముస్లిమ మహిళతో మీ వివాహమూ అయినది. దీని ఫలితంగానే మీ సంతానం ధర్మ సంతానమయింది. ముస్లిములందరూ మీకు సహాయపడటానికి జకాత్* ఇచ్చేందుకూ, మీ ధన, మాన, ప్రాణాల రక్షణ

---

* **జకాత్ : నియమిత సంపత్తి కంటే అధికంగా ఉన్నప్పుడు ప్రతి ముస్లిమ్ చెల్లించవలసిన నిర్ణీత ధనం.**

భారం వహించేందుకూ మీకు అర్హత లభించింది ఈ స్వీకార కారణంగానే కదా. ఇవన్నీ పొందీ ప్రమాణభంగం చేశారంటే ఇంతకన్నా విశ్వాసఘాతుకం లోకంలో వేరొకటి ఏముంది ?

మీరు "లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్" అనే వచనం అర్థాన్ని గ్రహించి మనస్ఫూర్తిగా దీన్ని అంగీకరించినవారే అయితే దైవాజ్ఞాపాలనకై మిమ్మల్ని నిర్బంధించే ఏ పోలీసు, ఏ న్యాయస్థానమూ ఈ లోకంలో మీకు కనబడకపోయినా సర్వావస్థల్లో మీరు దైవాజ్ఞల్ని పాలించవలసిందే. దేవుని పోలీసు, సైనికులు, న్యాయస్థానం, కారాగారం ఎక్కడా కానరావు. కాబట్టి ఆయన శాసనాన్ని ఉల్లంఘించడం కడు సులువని, గవర్నమెంటు పోలీసు సేన, న్యాయస్థానం, కారాగారం కళ్ళకు కనబడటం వల్ల దాని శాసనాన్ని ఉల్లంఘించడం దుస్సాధ్యమని భావించే వ్యక్తి "లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్" అని మిథ్యా ప్రమాణం చేశాడని నిస్సంకోచంగా చెప్పవచ్చు. దైవాన్నీ, సర్వలోకాన్నీ, ముస్లిములందరినీ స్వయంగా తన ఆత్మనూ వంచించాడతను.

సోదరులారా ! ఇప్పుడే మీ ముందు కలిమయే తయ్యిబా అర్థాన్ని వివరించాను. ఈ సందర్భంలో మరొక విషయం వైపు మీ దృష్టిని మళ్ళించగోరుతాను.

దేవుడు మీకు లోకంలోని సమస్తానికీ ప్రభువని మీరంగీకరిస్తారుగదా ! దీని భావమేమిటి ? మీ ప్రాణం మీది కాదు, దేవుని సొత్తు. మీ చేతులు మీ సొంతం కావు. మీ చెవులు, మీ కన్నులు మరి మీ దేహంలోని ఏ ఒక్క అవయవమూ మీ సొంతం కాదు. మీరు దున్నే ఈ భూములు, మీరు సేవ

చేయించుకునే ఈ పశువులు, మీరు వినియోగించుకునే ఈ వస్తు సామగ్రి వీటిలో ఏదీ మీకు చెందదు, అంతా దేవుని సొత్తే. ఇవన్నీ దేవునిచేత బహూకరణ రూపంలో మీకు లభించాయని మీ అంగీకారానికి భావం. ఇలా అంగీకార ప్రమాణం చేశాక "నా ప్రాణం, నా శరీరం, నా ధనం, మరి అవి నావి, ఇవి నావి" అని అనడానికి మీకు అధికారమెక్కడిదీ? ఒకరిని యజమాని అని ఒప్పుకోవడమూ, ఆ తరువాత ఆయన వస్తువును తనదిగా నిర్ణయించడం అర్థంలేని వ్యర్థమయిన మాట. ఈ సర్వానికి ప్రభువు అల్లాహ్ అని వాస్తవంగా మీరు మనసారా అంగీకరించారంటే రెండు విషయాలు వాటంతట అవే తప్పని సరి అవుతాయి. ఒకటి, యజమాని దేవుడే అయితే తన సొత్తును అమానతు(ట్రష్టు) రూపంలోనే ఆయన మీకు అప్పగించివుంటే, యజమాని సూచించే పద్ధతిలోనే ఆ వస్తువుల్ని వినియోగించాలి మీరు ఆయన అభీష్టానికి విరుద్ధంగా వీటిని వినియోగిస్తే మోసం చేసినవారవుతారన్న మాట మీ కాళ్ళు, చేతులను సయితం ఆయన ఇష్టానికి విరుద్ధంగా కదిలించే అధికారం లేదు మీకు ఆయన అంగీకారానికి ప్రతికూలంగా ఈ కళ్ళను వినియోగించజాలరు మీరు. ఆయన ఆమోదంలేని ఏ పదార్థాన్ని ఈ కడుపులో వేసే అధికారం మీకు లేదు. యజమాని ఇచ్ఛకు భిన్నంగా ఈ భూములపై, ఆస్తులపై కూడా మీకు ఎలాంటి అధికారం లేదు. మీ భార్యాబిడ్డలుగా చెలామణి అయ్యేవారూ ప్రభువుచేత ప్రసాదింపబడిన కారణానే మీవారయ్యారు. కనుక వీరితోనూ మీ ఇచ్ఛానుసారంగాకాక ప్రభువు ఆజ్ఞానుగుణంగానే ప్రవర్తించాలి. దీనికి భిన్నంగా ఆచరించారా, మీరు నమ్మక

ద్రోహులవుతారు. ఇతరుల భూమిపై దురాక్రమణ చేసుకనే వాణ్ణి మీరు ఏ విధంగా విశ్వాసఘాతకుడని అంటారో, అచ్చం అలాగే దైవం ప్రసాదించిన వస్తువుల్ని తమ సొంతంగా భావించి తమ ఇచ్ఛానుసారంగా వినియోగించుకున్నా లేక దైవం తప్ప మరొకరి ఇష్టానుసారంగా వాటిని ఉపయోగించినా అదే నమ్మక ద్రోహ నేరం మీపై కూడా మోపబడుతుంది యజమాని ఇష్టానుసారంగా ఆచరించడంలో ఏదయినా కష్టం కలిగితే కలగ నివ్వండి; కాళ్ళూ చేతులూ విరుగుతాయంటే విరగనివ్వండి. సంతాన నష్టం కలుగుతుందంటే కలగనివ్వండి. ఆస్తిపాస్తులు నాశనమవుతాయంటే కానివ్వండి. మీకెందుకు చింత? సొత్తు ఎవరిదో ఆయనే నష్టాన్ని అభిలషించాడంటే అలా చేసే హక్కు ఆయనకు దానిపై ఉంది కాని యజమాని ఆమోదానికి భిన్నంగా మీరు ప్రవర్తించి అందులో ఏదయినా నష్టం కలిగితే నిస్సందేహంగా మీరు అపరాధులే! ఎందుకంటే ఇతరుని సొత్తును ఆయన ఇచ్ఛకు విరుద్ధంగా మీరు చెరపడంచేత, స్వయంగా మీ ప్రాణాలపై సయితమూ మీకు అధికారం లేదు. ప్రభువు ఇష్టానుసారంగా ప్రాణాలర్పించారంటే యజమాని పట్ల తమ విధిని నిర్వర్తించారన్న మాట. దానికి వ్యతిరేకంగా ఆచరిస్తూ ప్రాణం కోల్పోయారంటే అదే చర్య నమ్మకద్రోహమన్న మాట.

రెండవ విషయమేమంటే యజమాని ప్రసాదించిన వస్తువును యజమాని ఆజ్ఞానుసారంగా ఉపయోగించడంలో మీరు ఎవరికీ చేసిన ఉపకారమేదీ లేదు అటు యజమానికీ కాదు, ఇంకా మరెవరికిన్నీ కాదు. ఆయన మార్గంలో మీరే దయినా దానం చేసినా, సేవ చేసినా లేక అన్నిటికన్నా ముఖ్య

మయిన మీ ప్రాణాన్నే సమర్పించినప్పటికీ ఎవరికీ మీరు చేసిన ఉపకారమేదీ లేదు. మహా అంటే యజమాని యెడల మీ బాధ్యతను నెరవేర్చారు ఇంతే కదా మీరు చేసిన ఘన కార్యం! ఉబ్బి గర్వించేందుకూ, పొగడ్తల కొరకు తాపత్రయ పడేందుకూ మీ కీర్తి జనసమ్మతాన్ని చూరగొనగలిగే ఘన కార్యం చేసినట్టు మీరు భావించడానికి ఇది ఎంత మహత్కార్య మనీ? ఒక్క మాట మాత్రం జ్ఞాపకముంచుకోండి ప్రభు మార్గాన ఏదయినా ఖర్చు చేసి లేదా ఏదయినా సేవ చేసి నిజ మయిన ముస్లిమ్ పొంగిపోడు ఇంకనూ నమ్రతా వినయాలను ఆచరిస్తాడు. గర్వించడం సత్కార్యాన్ని నాశనం చేసివేస్తుంది. పొగడ్తలను కోరి వాటికోసమే ఏదయినా సత్కార్యం చేసే వ్యక్తి దేవుని సన్నిధిలో ఎలాంటి ప్రతిఫలానికీ అర్హుడు కాడు. ఎందు కంటే తన కార్యానికి ప్రతిఫలం అతను ప్రపంచంలోనే కోరాడు. అది ఇక్కడే అతనికి లభించింది కూడాను!

సహోదరులారా! మీ యజమాని చేసిన ఉపకారాన్ని కాస్త చూడండి తాను ప్రసాదించిన వస్తువునే మీ వద్ద నుంచి తీసుకుని, "ఈ వస్తువును నేను మీ వద్ద నుంచి కొన్నాను. దీనికి ప్రతి మూల్యం మీకు నేనిస్తాను" అని అంటాడు! ఎంత గొప్ప వాడు దేవుడు! అల్లాహు అక్బర్! ఈ మహోన్నత కరుణాను గ్రహానికి పరిమితి ఏమయినా ఉందా! ఖుర్ఆన్‌లో ఈ విధంగా చెప్పబడుతుంది :

> "స్వర్గాన్ని ప్రతిమూల్యంగా (ప్రసాదించి) అల్లాహ్ విశ్వా సుల వద్ద నుంచి వారి ప్రాణాలనూ, వారి ధన సామగ్రినీ కొన్నాడు."

ఇదీ మీ ప్రభువు మీతో అవలంబించే విధానం. ఇక మీ నడవడికను కాస్త గమనించుకోండి. ప్రభువు మీకు ఒక వస్తువును అప్పగించి, తిరిగి దాన్ని ప్రతిమూల్యమిచ్చి కొన్నాడు. దాన్ని మీరు తిరిగి పరులకు విక్రయిస్తున్నారు. అదీ అత్యంత అల్పమయిన ధరకు! ఆ కొన్నవారు ప్రభువేచ్ఛకు వ్యతిరేకంగా మిమ్మల్ని వినియోగించుకుంటున్నారు. వారే దాతలయినట్లు, మీరున్నూ వారి సేవ చేస్తుంటారు. తమ బుద్ధిని వారికి విక్రయిస్తారు మీరు. తమ కాళ్ళూ చేతుల్ని విక్రయిస్తారు. శరీర శక్తుల్ని విక్రయిస్తారు. దైవద్రోహులు కొనదలచుకున్నదంతా విక్రయిస్తారు. ఇంతకన్నా అవినీతి ఏముంది? అమ్మివేసిన వస్తువును తిరిగి ఇతరులకు అమ్మడం శాసనానుసారంగానూ, నైతికంగానూ నేరమే! ప్రపంచంలోనే దీనిపై దగా, వంచనా నేరాల అభియోగం వేయబడుతుందే! మరి అల్లాహ్ న్యాయ స్థానంలో దీనిపై విచారణ జరగదనుకున్నారా?

—: సమాప్తం :—

# معنى الشهادتين

تأليف :

سيد أبو الاعلى المودودي

# قائمة بأسماء وعناوين المكاتب التعاونية لتوعية الجاليات بالمملكة

| م | المكتب | الهاتف | الفاكس | العنوان |
|---|---|---|---|---|
| ١ | شعبة الجاليات (بالوزارة) | ٠١-٤٠١٠٩٣٢ | ٠١-٤٠١٠٨٩٢ | الرمز ١١١٣١ |
| ٢ | مكتب البطحاء بالرياض | ٠١-٤٠٣٠١٤٢ | ٠١-٤٠٥٩٣٨٧ | الرياض ١١٤٦٥ ص.ب ٢٠٨٢٤ |
| ٣ | مكتب البديعة بالرياض | ٠١-٤٣٣٠٤٧٠ | ٠١-٤٣٠١١٢٢ | الرياض ١١٤٥٦ ص.ب ٢٤٩٣٢ |
| ٤ | مكتب الربوة بالرياض | ٠١-٤٩٧٠١٢٦ | ٠١-٤٩٧٠١٢٦ | الرياض ١١٤٥٧ ص.ب ٢٩٤٦٥ |
| ٥ | مكتب الجاليات بالخرج | ٠١-٥٤٤٠٦٦٢ | ٠١-٥٤٤٠٩٨٣ | الخرج ١١٩٤٢ ص.ب ١٦٨ |
| ٦ | مكتب الجاليات بشقراء | ٠١-٦٢٢٢٠٦١ | ٠١-٦٢٢٢٠٦١ | شقراء ١١٦٩١ ص.ب ٢٤٧ |
| ٧ | مكتب الجاليات بمكة المكرمة | ٠٢-٥٧٤٤٩٦٦ | ٠٢-٥٤٢٩٢٨٧ | مكة المكرمة شارع الستين |
| ٨ | مكتب جاليات حي السلامة بجدة | ٠٢-٦٨٢٩٨٩٨ | ٠٢-٦٦٢٢٦٦٢ | جدة ٢١٤٥٢ ص.ب ٦٨٩٧ |
| ٩ | مكتب الجاليات بالطائف | ٠٢-٧٣٦٠٨٢٢ | ٠٢-٧٣٦٠٨٢٢ | الطائف ٨١٥ |
| ١٠ | مكتب الجاليات بالدمام | ٠٣-٨٢٧٢٧٧٢ | ٠٣-٨٢٧٤٧٠٠ | الدمام ٣٠٠٢١ |
| ١١ | مكتب الجاليات بالأحساء | ٠٢-٥٨٦٦٦٧٢ | ٠٣-٥٨٧٤٦٦٤ | الهفوف ٣١٩٨٢ ص.ب ٢٠٢٢ |
| ١٢ | مكتب الجاليات بالخبر | ٠٣-٨٩٨٧٤٤٤ | ٠٣-٨٩٥٤٣٢٦ | الدمام ٣١١٣١ |
| ١٣ | مكتب الجاليات بالخفجي | ٠٣-٧٦٦١٩٦٩ | ٠٣-٧٦٦١٩٦٩ | الخفجي ٣١٩٧١ ص.ب ١٥٨ |
| ١٤ | مكتب الجاليات بالقريات | ٠٤-٦٤٣٤٠٨٩ | ٠٤-٦٤٢٤٠٨٩ | القريات ص.ب ٢٥٦ |
| ١٥ | مكتب الجاليات بتبوك | ٠٤-٤٢١١٣١٥ | ٠٤-٤٢٢٨٥١١ | مركز الدعوة بتبوك |
| ١٦ | مكتب الجاليات بعرعر | ٠٤-٦٦١٠٥١٣ | ٠٤-٦٦١٠٥١٣ | عرعر ص.ب ٨٧٥ |
| ١٧ | مركز توعية الجاليات بالقصيم/بريدة | ٠٦-٢٢٤٨٩٨٠ | ٠٦-٣٢٤٥٤١٤ | بريدة ص.ب ١٤٢ |
| ١٨ | مكتب الجاليات بعنيزة | ٠٦-٣٦٤٤٥٠٦ | ٠٦-٣٦٤٤٥٠٦ | عنيزة ص.ب ٨٠٨ |
| ١٩ | مكتب الجاليات بالبكيرية | ٠٦-٣٣٥٩٢٦٦ | ٠٦-٣٣٥٩٢٦٦ | البكيرية ص.ب ٢٩٢ |
| ٢٠ | مكتب الجاليات بالمجمعة | ٠٦-٤٣٢٣٩٤٩ | ٠٦-٤٣٢٣٩٤٩ | المجمعة ١١٩٥٢ ص.ب ١٠٢ |
| ٢١ | مكتب الجاليات بالزلفي | ٠٦-٤٢٢٥٦٥٧ | ٠٦-٤٢٢٤٢٣٤ | ص.ب ١٨٢ الزلفي ١١٩٣٢ |
| ٢٢ | مكتب الجاليات بحائل | ٠٦-٥٣٣٤٧٤٨ | ٠٦-٥٤٣٢٢١١ | حائل ص.ب ٢٨٤٣ |
| ٢٣ | مكتب الجاليات بالباحة | ٠٧-٧٢٥١٨٥١ | ٠٧-٧٢٧٠٢٧٩ | الباحة / مكتب الدعوة والإرشاد |
| ٢٤ | مكتب الجاليات ببيشة | ٠٧-٦٢٢٢٤٧٤ | ٠٧-٦٢٢٢٤٧٤ | بيشة ص.ب ٣٥ |

# أهداف المكتب

١ – الدعوة إلى الإسلام بلغات مختلفة.

٢ – طباعة وتوزيع الكتب والأشرطة الإسلامية بلغات مختلفة.

٣ – إهداء المصاحف والكتب والمقررات المدرسية على المحتاجين من المسلمين في الداخل والخارج.

٤ – إقامة الدروس العلمية والمحاضرات وحلق القرآن الكريم وتعليم اللغة العربية داخل المكتب وخارجه.

٥ – بناء المساجد وكفالة الدعاة والأيتام وغيرها من الأعمال الخيرية.

٦ – إقامة رحلات الحج والعمرة لعموم الوافدين.

Kingdom of Saudi Arabia
**Foreigners Guidance Office in Al-Khobeb Buraidah**
Tel : 06 – 3250142 Fax : 06 – 3264041
P.O. Box : 7909 Buraidah
{ طبع على نفقة مكتب توعية الجاليات بالخبيب ببريدة عام ١٤٢٢ هـ }
ص.ب: ٧٩٠٩ بريدة – ت/٠٦٣٢٥٠١٤٢-٠٦ ف/٠٦٣٢٦٤٠٤١-٠٦

ISBN: 9960-783-51- 0

مطبعة النرجس
: ٢٣١٦٦٥٣ ف: ٢٣١٦٨٦٦